# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప సోమవారం 20 నవంబరు 2023


## చిన్నఓరంపాడు విద్యార్థి జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: ఈనెల 17 నుంచి 19 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల రైల్వేకోడూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలలో పాల్గొని అందులో ప్రతిభ కనబరిచిన చిన్నఓరంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి శ్రీతేజ్ జాతీయ స్థాయి బేస్‌బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ఆ కళాశాల పీడీ శ్రీమతి శారదా ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే జనవరిలో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ బేస్‌బాల్ పోటీలకు శ్రీతేజ్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణ సీఐ మధుసూదన్‌రెడ్డి మరియు స్కూలు గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శారదా అభినందించారు.

## ఈనెల 20న సోమవారం కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్



రాయచోటి, నవంబరు 19, ప్రభాతవార్త: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 20న సోమవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజంపేటలో జనసేన పటిష్టతకు

# అంకితభావంతో కృషి

### యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో జనసేనపార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు కలిశారు. నాదెండ్ల మనోహర్‌తో రాజంపేట నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. పవనన్న ప్రజాబాట తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని నాదెండ్ల సూచించారు. నియోజకవర్గవ్యాప్తంగా పర్యటించి పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్నామని శ్రీనివాసరాజు వివరించారు. నియోజకవర్గంలో జనసేన సత్తా చాటాలని శ్రీనివాసరాజుకు ఆయన సూచించారు.

# విద్యకు విఘాతం

- విద్యాశాకాధికారి, ఉపాధ్యాయుల మధ్య ముదురు తున్న వివాదం.. శోధ్యం చూస్తున్న ఉన్నాతాది కారులు..
- ఫొటోస్...(స్క్రాబ్ కు తరలిస్తున్న పుస్తకాలు
- 2, షోకాజ్ నోటీసులు



రాజంపేట, నవంబర్,19, ప్రభాతవార్త

విద్య నేర్పి విజ్ఞానాన్ని పెంపోందించాల్చిన,ఉపాధ్యాయులు కు మండల విద్యాశాఖాది కారి విఘుతంగా ఏర్పడినట్లు తెలుస్తుంది. దీంతో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం లో గత ఆరు నెలలుగా విద్యకు విఘూతం కలిగినట్లు పాఠశాల ల ఉపాధ్యాయులు చర్చించుకోవడం విశేషం.ఇదిలా ఉంటే వీటి పట్ల చర్యలు తీసుకొని చక్క బెట్టాల్చిన పై స్థాయి అధికారులైన, డి. ఈ. ఓ., ఆర్. జె. డి. లు శోధ్యం చూస్తున్నా రని ఉపాధ్యాయులు చెప్పు కోవడం వింటుంటే మరీ దారుణం.గోప్యంగా నాలుగు గోడల మధ్య గదులో విద్యను బోధించాల్చిన ఉపాధ్యాయులు, పై స్థాయి అధికారి అరాచకాలు, ఆగడాలకు, నాలుగు గోడల మధ్య చదువు లు చెప్పాల్చిన ఉపాధ్యాయులు, బడులకు వెళ్లాలంటే ఎక్కడ పై అధికారి వచ్చి ఏమడుగు తుందో ఎవరి పైన పిర్యాదులు చేయమని వత్తిడి చేస్తుందోనని చెప్పినట్లు చేయక పోతే ఎక్కడ చివాట్లు పెట్టి నలుగురు ఉపాధ్యాయులు మధ్య నోటికి వచ్చినట్లు మాట్లాడుతుందోనని, గడ, గడ లాడుతూ నాలుగు గోడల మధ్య తరగతి గదులో బయట కు తొంగి చదువులు చెప్పే పరిస్థితులు వచ్చాయంటే ఓబులవారిపల్లి మండలం లో ఉపాధ్యాయులు గా ఉద్యోగం చేయాలంటేనే భయం వేస్తుందని, అలాగని బడికి వెళ్ళ కుండా ఉండలేమని, పులి ఎదుట మేకలు బతికినట్లు ఉపాధ్యాయులు పరిస్థితి ఉందని ఉపాధ్యాయులు బయటకు పొక్కలేక లో లో పల వారు బాధపడలేక అటు వెళ్లి ఇటు వెళ్లి వీధిన పడి రాజకీయాన్ని పులుము కున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆ అధికారిపై పై స్థాయి అధికారైన ఆర్. జె. డి. విచారణ చేయించారు. విచారణ లో ఆ అధికారిపై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ అయినట్లు, ఆ అధికారిని అవినీతి కి పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. అయితే విచారణ లో తప్పు తే లిన, ఆర్. జె. డి. తగు చర్యలు తీసుకొని వీరిమధ్య జరుగుతున్న వివాధాన్ని సర్ది చెప్పి విఘాతంతో ఉన్న విద్యను గాటిలో పెట్టాల్చింది. పోయి ఆపై స్థాయి అధికారి విచారణ సగమే గరిగిందని చెప్పి తప్పుకోవడం ఒక ఎత్తు అయితే, విచారణ పూర్తి కాకుండా సగం ఉండగానే షోకాజ్ పంపడం పై ఉపాధ్యాయులు లో పలు అను మానాలు రికేత్తితున్నాయి. అక్కడ ఆరు నెలలుగా జరుగుతున్న ఈ వివాధాన్ని అరనిముషంలో సర్దు బాటు చేయాల్చిన పై స్థాయి అధికారులైన, డి. ఈ. ఓ., ఆర్. జె. డి. లు శోధ్యం చూస్తుండడం చూస్తుంటే ఉపాధ్యాయులు, విద్యాశాఖాది కారిని మధ్య అరునెలలుగా జరుగుతున్న వివాదం సమసి పోకుండా పై స్థాయి అధికారులే దీనికి ఆర్ఘ్యం పోస్తున్నారని ఉపాధ్యాయులు అనుకొంటున్నట్లు తెలుస్తుంది. ఎలాంటి తప్పులు సేయకుండా పిర్యాదు చేస్తే వెనుకు ముందు అలోచించకుండా చర్యలు తీసుకొనే అధికారులు, ఈ అధికారిని విషయంలో 26తప్పులు విచారణ లో నిర్ధారణ అయి పది టన్నులు పుస్తకాలు అమ్ముకొన్నట్లు తెలీ సుమారు మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోగా మళ్ళీ ఈ నెల 20వ తేదీన సొంత జిల్లా అధికారులు కాకుండా, పక్క జిల్లా అధికారులు ను విచారణ కు పంపడం ఆ అధికారి ఆంతర్యం అంతు బట్టడం లేదు. ఇంత జరుగుతున్న అవినీతి కి పాల్పడిన ఆ అధికారినిని పై అధికారులు ఒకరిపై ఒకరు వేసుకొని వెనుకేసుకొస్తున్నారంటే ఆమెతో ఆ అధికారులు లాభమెంతో, వారికి ఉపయోగం ఎంతో వారు చూపుతున్న అభిమానమే చెబుతుంది. ఈ విషయమై అన్నమయ్య జిల్లా డి. ఈ. ఓ. పురుషోత్తం ను వివరణ కోరగా అదంతా ఆర్. జె. డి, చూస్తున్నారన్నారు. ఆర్. జె. డి. ని వివరణ కోరగా విచారణ లో తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామీణలకు అందని

# శుద్ధి జలం..!



- మంచినీటి పరీక్షలు నిల్..!!
- పట్టించుకోని ఇంజినీరింగ్ సహాయకులు..!!!

రాయచోటి, నవంబరు 19, ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని గ్రామీణ ప్రజలకు రక్షిత మంచినీరు ఎండమావిగా మారింది. నీటి పరీక్షలు నిర్వహించి రక్షిత తాగునీరు అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని నేతలు తరచూ చెబుతున్నా క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల భిన్న పరిస్థితులు ఉన్నాయి. గ్రామాల్లో మంచినీటి నమూనాలకు పరీక్షలు జరగడం లేదు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం నీటి పరీక్షలకు ఇచ్చే సామగ్రి మూలన పడుతోంది. పట్టించుకోవాల్సి న అధికారులు మిన్నకకుంఇపోతున్నారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం పాలకులు పట్టించుకోకఎపోవడంతో గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు కరవు అవుతోంది. దీంతో అనేక ప్రాంతాల్లో అపరిశుభ్రమైన నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభోగం మంచినీటి పరీక్షలకు తిలోదకాలు చేశారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం మంచినీటి వనరుల ద్వారా ఇంటింటికి తాగునీటి వసతులు కల్పించడం వాటి ద్వారా సురక్షిత నీటిని అందించడం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల బాధ్యత వినియోగంలో ఉన్న మంచినీరు శుభ్రంగా ఉందా లోపాలు ఏవైనా ఉన్నాయా తెలుసుకోవాలంటే నీటి పరీక్షలు అవసరం గతంలో కార్యదర్శులకు ఈ పరీక్షల కిట్లు ఇచ్చినా సగం మంది పక్కన పడేశారు. సాధారణంగా మారిన పరిస్థితుల్లో తాగుఎనీరు కలుషితమైతే అంటువవ్యాధులు సోకుతాయేమోనని ప్రజలు భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు ఎనిర్వహించే కిట్లు అందుబాటులో లేకపోవడంతో మంచినీటిని పరీక్షలు ఎనిర్వహించేవారు కాదు. గ్రామాల్లో త్వరగా నీటటి పరీక్షలు నిర్వహించాలని ఆలోచనతో ప్రభుత్వం మల్టీ పెరామీటర్ వాటర్ క్వాలిటీ ఫీల్డ్ టెస్ట్ కిట్లను గ్రామ పంచాయతీలకు అందజేసింది. వీటిని క్లుప్తంగా ఎఫ్‌టీకే కిట్లని వ్యవహరిస్తున్నారు. నీటి పరీక్షల బాధ్యతలను సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులకు అప్పగించారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో మంచినీటి పరీక్షల ల్యాబ్‌లు ఉన్నాయి. ఈ ల్యాబ్‌లలో ప్రతి రోజు నీటి పరీక్షలు నిర్వహించాలి. ముందుగా సబ్ డివిజన్ల పరిధిలో గ్రామ గ్రామాన ప్రతి రోజూ నీటి పరీక్షలు నిర్వహించి సబ్ డివిజన్ పరిధిలోని ల్యాబ్‌లో ఒక కెమిస్ట్ ఒక మైక్రోబయాలజిస్ట్ ఒక హెల్పర్, మరొక ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటారు. ప్రతి రోజు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలకు వెళ్లి మంచినీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు తీసుకురావాలి. నెలకు ఒక సారి మంచినీటి నాణ్యత ప్రధాన పరీక్ష నిర్వహించాలి. ఈ పరీక్షలో మొత్తం 13 రకాల అంతర్గత పరీక్షలు ఉంటాయి. ఇక ప్రతి 15 రోజులకు ఒక సారి ట్యాంక్‌ను శుభ్రం చేయాల్సి ఉంది. సంబంధిత గ్రామీణ నీటి సరఫరా విభాగం రికార్డులను నిర్వహించాల్సి ఉంటుంది. రికార్డుల్లో మాత్రం ట్యాంకులు కడగకపోయినా కడిగినట్లుగా చూపుతారు. పరీక్షలు చేయకపోయినా చేసినట్లు చూపిస్తున్నారు. మంచినీరు సరఫరా చేసే సమయంలో పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆరోపణలున్నాయి. నీటి నాణ్యతపై జనం అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది. క్షేత్రస్థాయిలో అక్కడక్కడ మంచినీటి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని పంచాయతీలకు ఎఫ్‌టటీకే కిట్లను పంపిణీ చేసింది. మండలాల్లోని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈలు సచివాలయంలోని ఇంజినీరింగ్ సహాయకులకు నీటి నమూనాల సేకరణ పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి పంచాయతీకి ఒక కిట్టుతో పాటు పరీక్షలకు అవసరమైన రసాయనాలను అందజేశారు. శుద్ధి జలం కోసం ఫిల్టర్ బెడ్స్‌ను ప్రభుత్వం అందజేసింది. అది కూడా వినియోగించడం లేదు. ప్రతి పంచాయతీకి వాటర్ టెస్టింగ్ కిట్లు సరఫరా చేశారు. ఒక్కొక్క కిట్టు రూ.1300 వ్యయంతో కొనుగోలు చేసి అందజేశారు. ఈ కిట్ల ద్వారా ప్రతి రోజు నీటిలో క్లోరైడ్ ఫ్లోరైడ్ ఐరన్ తదితర సాంద్రత ఎంత మేరా ఉందో తెలుసుకోవాలి. ఆ నీటిలో లవణాల లభ్యత సల్ఫర్ కాలుష్యం శాతం ఎంత మేరా ఉందో పరీక్షల్లో తెలుసుకోవాలి. దీనిని బట్టి ఆ మంచినీటిలో స్వచ్ఛత నాణ్యత తెలుసుకొని ప్రజలకు సరఫరా చేసి వారి ఆరోగ్య పరిరక్షణకు శ్రద్ధ చూపాల్సి ఉంటుంది. కానీ ఈ పరీక్షలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. కనీసం క్షేత్రస్థాయిలో కిట్లు ఉన్నా నీటి పరీక్షలు చేయక యంత్రాలు మూలన పడేశారు. దీంతో లక్షలు విలువ చేసే పరికరాలు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించి శుద్ధి జలం సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## విజ్ఞాన నిలయాలు..

# గ్రంథాలయాలు!!

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా
- ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో బహుమతులు ప్రదానం




కడప కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానం, మేథోసంపత్తికి మూలాలు అయిన గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా సూచించారు. ఆదివారం కడప కలెక్టరేట్ సభాభవనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్.ఉషారాణి అధ్యక్షతన 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపులో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషా మాట్లాడుతూ జ్ఞాన బాంఢాగారాలు గ్రంథాలయాలేనని, గ్రంథాలయాలు ఎంతో మేధాశక్తిని పెంచుకోవచ్చున్నారు. గ్రంథాలయాలలోని పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని సంపాదించవచ్చున్నారు. మహానుభావులు మేధావులు గ్రంథాలయాలకు వెళ్లి తమ జ్ఞాన విజ్ఞానాన్ని పెంచుకొని పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహాత్మాగాంధీ కలలు గన్న స్వరాజ్యాన్ని ప్రవేశపెట్టి గ్రామ సచివాలయాల సముదాయాలలో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలను మండల స్థాయి నుంచి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సూర్యనారాయణ, కె.బాబు, డీఈవో రాఘవరెడ్డి, ఎస్ఎస్ఏ పీవో డా.ఎ.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి మంజుల వాణి, ఎంఈవో నారాయణ, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్, జిల్లా సఖీ దిశా కేంద్ర కౌన్సిలర్ సునీత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు,, విద్యార్థినీ విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబును సిఎం చేయడమే

# లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తాం

### కమ్మ సంఘం ఆత్మీయ సభలో జగన్‌రాజు



రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి వచ్చేందుకు అందరం కలిసి పనిచేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఆదివారం ఆర్ఎస్‌రోడ్డులోని జగన్‌రాజు కార్యాలయంలో జిల్లా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగన్‌రాజును కమ్మసంఘం నేతలు ఘనంగా సత్కరించారు. అలాగే కూచివారిపల్లె పంచాయతి నేతలు కూడా ఆత్మీయ సన్మాన కార్యమ్రాన్ని జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌ను గద్దె దించేందుకు పార్టీలో ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ అధినేత తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగిరేలా సమిష్టిగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ మాజీ జిల్లా అధ్యక్షురాలు కుసుమకుమారి, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపూడి శివనారాయణ చౌదరి, పార్టీ సీనియర్ నేతలు బాపనయ్య నాయుడు, అమ్మినేని రామనరసింహులు నాయుడు, అమ్మినేని అజయ్, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, ముల్లగూర మణి, కేశవ, బాసినేని రెడ్డయ్యనాయుడు, బాలాజి, ఉపేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పాలమ్మ చెరువు ఆక్రమణ

### - చెరువును ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించండి- గ్రామస్థుల మొర..

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మాధవరం పోడు సమీపాన ఉన్న కుప్పాలమ్మ చెరువు ఆక్రమణదారుల కబంధహస్తాల్లో ఆక్రమణకు గురైందని ఆక్రమణదారుల నుంచి చెరువుకు విముక్తి కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రూ.13కోట్లు పైచిలుకు నిధులతో వాగేటి కోన ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొని నిర్మించిన ఆ ప్రాజెక్టు నుంచి నీరు 13 ఎకరాలకు కూడా అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు చెరువులోకి నీటిని అందించేందుకు ఐదు కి.మీ మేర రాతి కట్టడం మరియు సిమెంటుతో కాలువ నిర్మాణం పనులు చేపట్టినా చెరువులో నీరు లేక అర కి.మీ మేరా కొంత మందది రైతులు చెరఉవులోకి నీరు రాకకుండా చెరువును ఆక్రమించి పూడ్చివేశారని పలువురు ంరైతులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారుల నుంచి చెరువును కాపాడి వాగేటి కోన నుంచి వచ్చే నీరు చెరువులోకి నింపి రైతులకు వ్యవసాయ ఆధార పంటలు పండించుకునేందుకు సహకరించాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## రాష్ట్రషంలో పోలీసు వ్యవస్థ నిష్పక్షాతంగా పని చేయలేదు

**- రాష్ట్రషానికి ద్రోహం చేసిన బీజేపీని వైసీపీ, టీడీపీ, జనసేనలు మోస్తున్నాయి**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 19, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు స్థానిక సీపీఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ స్థానిక సీపీఎం పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అప్పులకు అనుమతులు రాష్ట్రానికి రాకపోతే పొయ్యి వెలగని పరిస్థితి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తెచ్చిపెట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పని చేయడం లేదన్నారు. 151 ఎమ్మెల్యేలు, 22 ఎంపీలు, 11 రాజ్యసభ ఉన్న వైసీపీ ప్రభుత్వ పెద్దలు వ్యక్తిగత కేసుల కోసం రాష్ట్రానికి తీవ్రంగా ద్రోహం చేసిన బీజేపీని ప్రశ్నించలేక ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన కేంద్రంలోని మతోన్మాద బీజేపీని మోస్తున్నాయని ఇది దేశ లౌకిక, ప్రజాస్వామ్య, ప్రజాతంత్ర, సౌమ్యనాద ఫెడరల్ రాజ్యాంగానికి ప్రమాదకరమైందన్నారు. మోదీ, జగన్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలను ప్రజాక్షేత్రంలోనే టీడీపీ ఎదుర్కోవాలని కానీ కోర్టుల్లో రివర్స్ టెండరింగ్, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు




ఇవ్వకపోవడం, సీపీఎం ఉద్యోగులపై కేసులు పెట్టడం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినా వేతనం పెంచకపోవడం రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం, ప్రజలపై మోయలేని కరెంటు బిల్లుల మోత వేయడం, ఎపేద ప్రజల రక్తమాంసాలతో రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మద్యం వ్యాపారం ప్రోత్సహించి చేయడం ఉచితంగా పథకాల కోసం రూ.5లక్షల కోట్లు అప్పులు చేయడం, నవరత్నాల అమలు చేయడం నవరత్నాల అమలు చేయడం ఇదే అభివృద్ధి అనుకుంటున్న వైసీపీ ప్రభుత్వం 2024 ఎన్నికల్లో తీవ్రమైన ప్రతికూల ఫలితాలతో మూల్యంచెల్లించుకోవాలల్సి ఉందేనని హెచ్చరించారు. దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని అక్కడి స్థానిక ప్రాంతీయ పార్టీలను ఇలాగే మింగిందని వారు గుర్తు చేశారు. కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి నాపైన సీఎం నిధులు ఇవ్వకపోవడం, శ్రద్ధ కనబరచకపోవడంపై జిల్లా ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉందన్నారు. వివేకా హత్య అనంతరం వారి కుటుంబంలో వారి సామాజిక వర్గంలో పెద్ద చీలిక వైసీపీకి వ్యతిరేకంగా ఏర్పడిందన్నారు. కడప జిల్లాలో సీపీఎం కొన్ని నియోజకవర్గాలలో గెలుపు ఓటములను నిర్ణయించే ఓటు బ్యాంకు కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ముంతాజ్, సర్వేశ్వరి, రమేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## మినీ బస్సు - స్కూటర్ ఢీ

# ఇద్దరు మృతి



పుల్లంపేట, నవంబరు 19 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లె నేషనల్ హైవేలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై విషమ పరిస్థితిలో ఆసుపత్రికి చేరిన సంఘటన ఇది. పుల్లంపేట ఎస్ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న ఎపి04 టిడబ్ల్యు 2895 నంబరు గల అంజలి ట్రావెల్స్‌కు చెందిన మినీ బస్సును రాజంపేట వైపు నుంచి పుల్లంపేటకు వెళుతున్న అప్పాజి మోటారు సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మరొక యువకుడు తీవ్ర గాయాలై విషమ పరిస్థితిలో ఆసుపత్రిపాలైనట్లు ఎస్ఐ తెలిపారు. మృతులు పుల్లంపేటకు చెందిన ఈశ్వర్ నారాయణ(21), హుస్సేన్(17)గాగుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు మరొకరు తీవ్ర గాయాలై విషమ పరిస్థితిలో ఉండడంతో ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తుచేస్తున్నట్లుఎస్ఐ రఘురాం వివరించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



రామాపురం, నవంబరు 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన రామాపురంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం మహిళా దదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే వారోత్సవాలు రామాపురంలోని శాఖ గ్రంథాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రంథాలయంలో జరిగే వారోత్సవాలకు విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొంటారని అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు పాల్గొంటారని చెప్పారు. స్థానికులు అందరూ గ్రంథాలయాలను విరివిగా ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకురాలు తారకేశ్వరి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు హర్షం

**వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి**



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పశువులకు వచ్చే రోగాల పట్ల సంబంధిత వైద్య సిబ్బందితో చర్చించారు. పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూగ జీవాలను ఎంతో అభివృద్ధి చెందేవిధంగా సంబంధిత పశువుల యజమానులు అందుబాటులో ఉన్న పశువైద్యశాల ద్వారా వైద్యసేవలను పొందాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనకు రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో మండలంలో రైతుభరోసా, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ క్లీనిక్‌లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో ప్రభుత్వ నిధులు కేటాయించి వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రమణ, ఆనాల కవితా చెంగల్‌రెడ్డి, రామక్రిష్ణ, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, విసి విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు వత్తలూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు వరదబాదితుల పట్ల

# సిఎం మానవత్వం మరిచారు

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు ధ్వజం**



రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

సొంత జిల్లాలో ఒక ప్రాజెక్టు కొట్టుకుపోయి ఊర్లకు ఊర్లు నామరూపాలు లేకుండా పోయిన వందలాది ఇళ్ల నేలమట్టమైనా కనీస బాధ్యత లేకుండా మానవత్వం మరచి దుర్మార్గంగా వ్యవహరించినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిగ్గుపడాల్సిన విషయమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ధ్వజమెత్తారు. ఆదివారం ఆర్ అండ్ బి బంగ్లా వద్ద అన్నమయ్య వరద బాధితులకు మద్దతుగా సంఘీబావ దీక్షను బిజెపి నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం కొట్టుకుపోయిందన్నారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా సిఎం వరద బాధిత గ్రామాలకు ఏమి చేశారనే ప్రశ్నించారు. ప్రాజెక్టును పునర్నిర్మించారా? పక్కా ఇళ్లు పూర్తి చేశారా? రైతుల పొలాలు బాగు చేశారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అన్నమయ్య వరద బాధితులను మోసం చేశారని ఆరోపించారు. 400 ఇళ్లు వరదల్లో నేలమట్టమైతే 22 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇది సిఎం సొంత జిల్లాలో జరగడం సిగ్గుగా లేదా అన్నారు. ఒక్క పులపత్తూరులో తప్పా ఏ ఒక్క గ్రామంలోనైనా ఒక్క ఇళ్లు అయినా బాధితులకు నిర్మించారా అని ప్రశ్నించారు. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా కనీసం పొలాలను బాగు చేయలేని సిగ్గుమాలిన ప్రభుత్వమని మండిపడ్డారు. వరదలో పంటనష్ట కొట్టుకుపోయి ఇసుకమేటలు ఏర్పడిన రైతులకు నేటికి పంటనష్టపరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇకనైనా జగన్‌మోహన్‌రెడ్డి కళ్లు తెరిచి అన్నమయ్య పునర్నిర్మాణ పనులు చేపట్టాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణయాదవ్, రాష్ట్ర మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు పీహెచ్‌డీ ప్రదానం



కలికిరి, నవంబరు 19, ప్రభాతవార్త: కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో గణిత విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్.రాజేంద్రప్రసాద్‌కు కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డిగ్రీ అందజేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్ ఎంహెచ్‌డీ పోప్‌త్రో ప్రోవస్ మీడియం అంశంపైన ప్రొఫెసర్ జి.విశ్వనాథరెడ్డి వద్ద పరిశోధన గావించారు. ఈ పరిశోధనను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆధ్వర్యంలో ప్రొఫెసర్స్ బృందం ఆమోదించి పీహెచ్‌డీ ప్రదానం చేసింది. రాజేంద్రప్రసాద్ ఎల్.సిద్దమ్మ, చంద్రయ్యల ద్వితీయ సంతానం. అతను గత ఆరు సంవత్సరాలుగా గణిత విభాగంలో అధ్యాపకుడిగా సేవలు అందించాడు. అంతేకాకుండా సమాజంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచాడు. అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్‌కు పీహెచ్‌డీ డిగ్రీ రావడంతో తన గురువైన ప్రొఫెసర్ ఎంసీ రాజుకు అదే విధంగా జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. జేఎన్‌టీయూ కళాశాలలో విధులు నిర్వహిస్తూ పీహెచ్‌డీ పొందిన రాజేంద్రప్రసాద్‌ను పలువురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, మేధావులు అభినందించారు.

## తిప్పాయిపల్లె గ్రామస్థులకు అండగా ఉంటాం

**- ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి**



ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పేట మండలం తిప్పాయపల్లె గ్రామ ప్రజలు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామస్థులు, పెద్దలు ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన తిప్పాయపల్లె గ్రామానికి చేరుకొని గ్రామస్థులు సమస్యలు తెలుసుకొని గ్రామ ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా చేయూతనందిస్తామన్నారు. గ్రామ బాగోగులు తెలుసుకొని అభివృద్ధికి దేవాలయాలకు ఆధ్యాత్మికంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మరియు యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరి, నవంబరు 19, ప్రభాతవార్త: కలికిరి-పాలెం రోడ్డు మార్గంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తలైన శాంతయ్య, అజయ్, కొండయ్యలను ఆదివారం తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. పత్తేగడ పంచాయతీ కుక్కలొడ్డుకు చెందిన శాంతయ్య తన ద్విచక్ర వాహనంలో గ్రామానికి వస్తుండగా బాలయ్యకుంట వడ్డెపల్లెకు చెందిన అజయ్, కొండయ్యలు ద్విచక్ర వాహనంలో వస్తూ రోడ్డు వాహనాలు ఢీకొన్నారు. దీంతో ఇరువురికి రక్తగాయాలై పీలేరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. క్షతగాత్రులు కిశోర్‌కుమార్‌రెడ్డికి ప్రథమ అనుచరులు కావడంతో వెంటనే కిశోర్‌కుమార్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి తమకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మహేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు భద్ర, సుధాకర్, సీనియర్ నాయకులు ఆర్.మల్‌రెడ్డి తదితరులున్నారు.

## రహదారులపై వరినాట్లు వేసి తెలుగుదేశం నిరసన



రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధ్వాన్న రోడ్ల నిర్వహణకు మోకాటి లోతు గుంతలే ప్రత్యక్ష ఉదాహరణ అని తెలుగుదేవంపార్టీ రాష్ట్ర కార్యాదర్శి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. ఆదివారం ఇసుకపల్లె రోడ్డులో జగన్ హయాంలో గుంతలకు దారేది కార్యక్రమంలో భాగంగా రోడ్లపై గుంతల్లో నిలిచిన నీటిలో చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో వరినాట్లు వేసి తెలుగు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. పలు రోడ్లలో గుంతలు చూపిస్తూ ఇదేం రహదారి జగన్ అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు అద్దెపల్లె ప్రతాప్‌రాజు, డాక్టర్ సుధాకర్, దగ్గుపాటి మణి, మేకా నరసింహులు, అనసూయమ్మ, గుగ్గిళ్ల చంద్రమౌళి, కొండా శ్రీను, అబూబకర్, టి.లక్ష్మినారాయణ, మందా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర గుట్టకు గుండు గీశారు



- కోటి రూపాయలు నిధులు స్వాహా చేశారు
- కంపచెట్లు తొలగింపు పేరుతో అప్పనంగా ఏపీఎండీసీ నిధులు
- సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్న వైనం

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: ఈశ్వర గుట్టకు గుండు గీశారు. కోటి రూపాయలు స్వాహా చేశారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. పునరావాస గ్రామాల్లో ఉన్న గుట్ట చదును కోసం ఏపీఎండీసీ సంస్థ ద్వారా కోటి రూపాయలు గుట్ట చదును కోసం నిధులు కేటాయించారు. అయితే కొంత మంది కాంట్రాక్టర్లు గుట్ట చదును చేయకుండా మనిషి తలకు గుండు ఎలా గీస్తారో ఆ గుట్టకు కూడా కంపచెట్లను, ముళ్ల పొదలను తొలగించి గుండు గీసి గుట్ట చదును పేరుతో కోటి రూపాయలు నిధులు యంత్రాల ద్వారా చదును చేసి కాంట్రాక్టర్లు పనులు పేరుతో కొద్దో గొప్పో పనులు చేయించి మిగిలిన నిధులను స్వాహా చేశారని విమర్శలు గుసగుసలా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల మంగంపేట పునరావాస గ్రామాలకు సంబంధించి హరిజనవాడకు సంబంధించిన లేఅవుట్లు ఆ గుట్టపైనే ఇంటి స్థలాలు చూపించడంతో గ్రామస్థులు అభ్యంతరాలు తెలిపి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్లి చదునైన ప్రాంతంలో అనుకూలమైన ప్రదేశంలో మాకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతులు వినిపించినా అందుకు అన్నమయ్య జిల్లా కలెక్టరు గిరీష ససేమిరా అంటూ అక్కడే ఇల్లు కట్టుకోవాలని హుకుం జారీ చేయడంతో ఎమ్మెల్యే, ఎంపీలు జోక్యం చేసుకొని గుట్టను చదును చేయించి అనుకూలపరిచి ఆ తరువాత ఇంటి స్థలాలు లేవు అనుకూలంగా మారుస్తారని తెలపడంతో కొంత వెనక్కి తగ్గారు. అయినా ఆ గుట్టపైన ఇల్లు కట్టుకోవాలంటూ కొందరు రభస చేయడంతో మాకు గుట్టపైన ఇంటి స్థలాలు వద్దంటూ హరిజనవాడ గ్రామస్థులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు. గుట్ట చదునుకు మరికొన్ని నిధులు కేటాయించి కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శించకుండా నాణ్యతగా గుట్టను చదును చేసి ఉంటే చదును ఏర్పడి ఎటుసమస్య లేకుండా ఉండేదని కొంత మంది కాంట్రాక్టర్లు సిండికేట్‌గా తయారై కోటి రూపాయలు ఏపీఎండీసీ నిధులను అప్పనంగా ఖర్చు చేశారని అభియోగాలు లేకపోలేదు. ఇప్పటికైనాసంబంధిత ఉన్నతాధికారులు ఏపీఎండీసీ సంస్థ అధికారులు చొరవ చూపి గుట్టను చదును చేయించి హరిజనవాడ గ్రామస్తులకు చదునైన ప్రదేశంలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**అయ్యప్ప భక్తుల భవనానికి**

## అతికారి దినేష్ గ్రానైట్ వితరణ

రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త



రాజంపేట మండలం భువనగిరిపల్లెలో అయ్యప్ప భక్తుల కోసం నిర్మించిన విశ్రాంతి భవనానికి జనసేన నేత అతికారి దినేష్ 2 లక్షలు విలువ చేసే గ్రానైట్‌ను ఆదివారం వితరణ చేశారు. ఈ మేరకు భువనగిరిపల్లెలోని అయ్యప్ప ఆలయంలో విశ్రాంతి భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రానైట్ వితరణ చేసిన అతికారి దినేష్‌ను అయ్యప్ప భక్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు శ్రీరాములు, గుగ్గిళ్ల నాగార్జున, కొట్టే శ్రీహరి, జిగిలి ఓబులేశు, పంద్రా రంజిత్, అబ్బిగారి గోపాల్, మస్తాన్‌రాయల్, నేతి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నాం

## జడ్పీ బాలుర విద్యార్థులకు ఆటల పోటీలు

వేంపల్లె, నవంబర్ 19, ప్రభాతవార్త ః జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వేంపల్లెలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే గ్రంథాలయాల్లోని పుస్తకాలు, వాటిని చదవడం వల్ల విద్యార్థులకు ఏ విధంగా మేలు జరుగుతుందో తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాలల సైన్స్ కాంగ్రెస్‌లో చిట్వేలి మండల విద్యార్థులు




చిట్వేలి, నవంబరు 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి విద్యాశాఖ ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ డైట్ కళాశాలలో శనివారం జరిగిన 31వ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పోల్లోపల్లి ఉన్నత పాఠశాల నుంచి 8వ తరగతి విద్యార్థిని కందల లేఖనసాహితి జీవశాస్త్ర ఉపాధ్యాయులు హరినాథ్ ఆధ్వర్యంలో 'నేచరుల్ ప్రిజర్వేటియ్ మెథర్ ఫర్ పపాయ టు ఓవర్ కమ్‌లో మార్కెట్ ఫ్రైజ్' అనే అంశంపై ప్రదర్శించగా, చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి శివదీక్షత్ ఉపాధ్యాయులు శివనారాయణగౌడ్ ఆధ్వర్యంలో 'వన్నె జీవులలో పరాన్నా జీవుల ఉనికి వాటి నిర్మూలన' అనే అంశంపై, లక్ష్మీత్రివేణి ఉపాధ్యాయుడు చంద్రయ్య ఆధ్వర్యంలో 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై పసుపుల యజ్ఞదర్ ఉపాధ్యాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో 'రాగిజావ ప్రయోజనాలు' అనే అంశాలపై తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై జిల్లా ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నట్లు ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, పురుషోత్తంరెడ్డిలు ఆదివారం తెలియపరిచారు. ఎంపికైన వీరు నవంబరు 29, 30 తేదీల్లో గుంటూరులోని కెఎల్ యూనివర్శిటీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల పరిధిలో ఎంపికైన వీరిని శిక్షణ ఉపాధ్యాయులతో కలిసి సత్కరించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలియపరిచారు.

## తెదేపా కార్యక్రమాల్లో మేము పాల్గొంటాం

వేంపల్లె, నవంబర్ 19, ప్రభాతవార్త ః పులివెందుల నియోజకవర్గంలో తెదేపా చేసే ప్రతి కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున తాము కూడా పాల్గొంటామని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త, పులివెందుల ఇన్‌ఛార్జి హరీష్ తెలిపారు. ఆదివారం వేంపల్లెలోని తెదేపా కార్యాలయంలో తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్‌ను జనసేన ఇన్‌ఛార్జి హరీష్, మిగతా మండలాల కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనపై పోరాడేందుకు ప్రత్యక్షంగా జనసేనతో కలిసి తెదేపా ఏ కార్యక్రమం నిర్వహించినా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు వచ్చి సంఘీభావం తెలిపి ప్రతి కార్యక్రమం కలిసికట్టుగా చేస్తామన్నారు. అందుకు వారు అభినందనలు తెలపుతూ బీటెక్ రవి బెయిల్ మీద బయటకు రాగానే ఆయనను కలుస్తామని తెలిపారు. ఈ సమావేశం లో తెదేపా నాయకులు గోటూరు నాగభూషణం, మహబూబ్‌షరీఫ్, చైతన్య, జనసేన పార్టీ నాయకులు శ్యామ్, దేవానంద్, సందీప్, మల్లికార్జున, సురభి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోగా దివిజ బాధ్యతల స్వీకరణ

వేంపల్లె, నవంబర్ 19, ప్రభాతవార్త ః

వేంపల్లె ఎంపీడీవోగా ఎస్.దివిజ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఉప మండలాధ్యక్షురాలు మెహతాజ్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పనిచేసిన మల్లికార్జునరెడ్డి పంచాయతీ విస్తరణాధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర ్భంగా ఎంపీడీవో దివిజ మాట్లాడుతూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మండల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఎంపీటీసీలు బాబాషరీఫ్, భారతి, కటిక చంద్రశేఖర్, పద్మ జయలక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న మెస్‌ఛార్జిలను వెంటనే విడుదల చేయాలి



వేంపల్లె, నవంబర్ 19, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాలలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జిలను తక్షణమే విడుదల చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేంపల్లెలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆదివారం విద్యార్థులతో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ గత 8నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జిలు విడుదల చేయకపోవడం వలన వార్డెన్లు ఇబ్బందులకు గురవుతున్నారని, గత 8నెలలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వలన హాస్టల్ నిర్వహణ చేయలేక వార్డన్లు తీవ్ర ఇబ్బందులకు గువుతున్నారన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, మోపక్క అరకొర ఇచ్చే మెస్‌ఛార్జిలను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాది సంక్షేమ రాజ్యం అంటూ సంక్షేమ హాస్టళ్లకు గాలికి వదిలేసిన పరిస్థితి స్పష్టంగా కనపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్స్ ఛార్జిలను విడుదల చేసి ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థుల ఆకలి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు.

## స్వీయరక్షణకు తేక్వాండో నైపుణ్యం కలిగి ఉండాలి



పులివెందుల, నవంబర్ 19, ప్రభాతవార్త : అమ్మాయిలు స్వీయరక్షణకు తేక్వాండోలో నైపుణ్యం కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యుడు, ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ అన్నారు. పులివెందులలోని భారతి కోచింగ్ కేంద్రంలో ఆదివారం బిఎస్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ బెల్ట్ గ్రేడింగ్‌లలో బ్రౌన్‌బెల్టు, బ్లూబెల్టు, ఎల్లో బెల్టు సాధించిన వారికి ప్రశంసాపత్రాన్ని, మెడల్స్‌లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. మాస్టర్ శ్రీనివాస్‌రావు ఎంతో ఓర్పుతో, సహనంతో విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలలో మున్ముందుకు వెళ్లుటకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు భవిష్యత్తులో మున్ముందుకు వెళ్లేందుకు నాంది పలికే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రెటరీ అరుణకుమారి స్పందించి అండర్19, అండర్11 వారికి కూడా స్పోర్ట్స్ నందు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే తైక్వాండో విద్యార్థులు అటు సమాజాన్ని, ఇటు తల్లిదండ్రులను, దేశాన్ని గుర్తుంచుకుని జాతీయ, అంతర్జాతీయస్థాయిలలో ముందుకు వెళ్లాలని పైడిపల్లి కిషక్షర్ కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, మధు, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపురం కలశ పూజ



ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం శెట్టిగుంట గ్రామంలో శ్రీరాధాకృష్ణ దేవాలయ గోపురం కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అంబటి మురళీ మరియు వారి దర్మపత్ని నీలవేణి ప్రాతినిధ్యం వహిస్తూ వేదమంత్రాలు, మేళ తాళాల మధ్య గ్రామస్థులంతా ఒక పండగ వాతావరణంలో ఆదివారం ఉదయం 11.47 గంటలకు హోమం జరుపుతూ గర్భగుడిపై కలశాన్ని ప్రతిష్టించారు. అందులో దాదాపు వంద మందికి పైబడి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పిస్తూ అన్నప్రసాదాలు కూడా పంపిణీ చేయడం జరిగింది.

## ఎంపీటీసీ భర్త వెంకటస్వామి మృతిపై ఎమ్మెల్యే సంతాపం



తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ ఎంపీటీసీ పల్లపు సరోజమ్మ భర్త పల్లపు వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి వెంకట స్వామి స్వగృహంలో ఎంపీటీసీ సరోజమ్మనో ఓదార్చారు. మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి మృతి వైసీపీకి తీరని లోటని మండలంలో నమ్మకమైన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటస్వామి మృతిపై ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సింగిల్ విండో మాజీ మెంబర్ నరేందర్‌రెడ్డి, వైకాపా నాయకులు కిశోర్‌కుమార్‌రెడ్డి, రామ్మూర్తి, మూలపల్లి రవి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, మోడల్ స్కూలు ఛైర్మన్ సలీం, ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## మసీదు రస్తాను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి- కమిటీ నాయకులు



కడప వైద్యవిభాగం, నవంబరు 19, ప్రభాతవార్త: కడప నగరం సాయిపేటలోని ఎ-1 నగర్‌లో ఉన్న మసీదు ఎ గఫారియా మసీదు రస్తాను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మసీదు కమిటీ నాయకులు మహ్మద్, ఇబ్రహీం, నిస్సార్ అహ్మద్, ఫరీద్, మున్వర్, ఇంతియాజ్, కాలేశా కోరారు. ఆదివారం మసీదు వద్ద కబ్జాకు ప్రయత్నిస్తున్న రస్తాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎం అవమీనుద్దీన్, మొహిద్దీన్, సమీవుద్దీన్ అనే ఆక్రమణదారులు ఖాళీ స్థలాలను కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. మసీదు దగ్గరకు వచ్చే వారిని నోటికి వచ్చినట్లు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ శాఖకు సర్వే కోసం రాశారని తెలిపారు. రెవెన్యూ శాఖ సర్వే చేయించి రస్తా అని రిపోర్టు కూడా ఇచ్చిందన్నారు. ఎస్పీ స్పందనలో పలుమార్లు వినతిపత్రాలు అందించామని పేర్కొన్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుకు వక్ఫ్‌బోర్డుకు అప్పగించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ సంధాని, ముసబీర్ ఖాన్, నజీర్, షేక్ నిస్సార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 106వ ఇందిరా గాంధీ జయంతి



కడప వైద్యవిభాగం, నవంబరు 19, ప్రభాతవార్త: మాజీ జిల్లా సేవాదళ్ ఛైర్మన్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మొదటగా పాత రిమ్స్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి పూలమాల అర్పించారు. ఈ శుభసందర్భంగా చీకటి చార్లెస్ మాట్లాడుతూ అసాధారణ మహిళ ఇందిరా గాంధీ అని ఆమె జయంతిని మనం మనస్ఫూర్తిగా స్మరించుకోవాలని తెలిపారు. ఇందిరా గాంధీ 117 నవంబరు 1న ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జన్మించిన ఆమె భారతదేశ చరిత్రలో చెరగని ముద్రవేసి భారత మూడో ప్రధానిగా ఎదిగారని ఆమె ప్రజా సేవ, పాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టం విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ పఠాన్ అలీఖాన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, నాగరాణి, సమాచార చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నరసింహులు, హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రసూల్, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, మైనార్టీ జిల్లా కార్యదర్శి షాజహాన్, ఆనంద్, సూరి, చింతకొమ్మదిన్నె మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయకృష్ణ, న్యాయవాది మోహన్‌రెడ్డి, హరిప్రసాద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత ఉపాధ్యక్షులుగా లంకిపల్లె మధు నియామకం



పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః తెలుగు యువత ఉపాధ్యక్షులుగా చింతపర్తి గ్రామం పుల్లెట్ చెరువుపల్లెకి చెందిన యువ నాయకుడు లంకిపల్లె మధుకి నియామకపత్రం అందజేసిన తెదేపా జాతీయ ప్రదాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గతెలుగుయువతఅధ్యక్షులు మహేందం రెడ్డి, వాల్మీకిపురం మండలం చింతపర్తి యువనాయకుడు శేషుతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్తానని కిశోర్‌కుమార్‌రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువతను తెదేపాలో భాగస్వామ్యం పెంచి నియోజకవర్గపరిధిలో పార్టీకార్యక్రమాలపై అహర్నిశలు పనిచేస్తూ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుకు కషిచేస్తానన్నారు. తెదేపాఅధికారంలోకితీసుకొచ్చేందుకు అహర్నిశలు కషిచేస్తానని లంకిపల్లె మధు తెలియజేశారు.

## శాసన సభ్యులచే పలు ప్రారంభోత్సవాలు

### వగళ్ల లో నూతన కళ్యాణమండపం ప్రారంభం



పీలేరు, కేవి.పల్లె, నవంబరు 19 ప్రభాతవార్తః పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డిచే ఆదివారం వాల్మీకిపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన మూన్‌లైట్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని కుమార్‌శేషాద్రి నూతన గహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అఈకార్యక్రమంలో వాల్మీకిపురం, పీలేరు పట్టణంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, కేవి.పల్లెలో జడ్పీటీసీ శ్రుతి, మండల కన్వీనర్ వెంకటరమనారెడ్డి, మండల యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వైకాపా నాయకులురెడ్డెప్పరెడ్డి, వెంకటసిద్దులు, రాంకొండారెడ్డి, హర్షవర్దన్‌రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః కరీమా కళ్యాణమండపాన్ని ప్రారంభిస్తున్న పీలేరు, రాయచోటి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డిలు ప్రారంభిస్తున్న దశ్యం(2)

## జనార్ధన్‌రెడ్డి ఇంట గహప్రవేశం- పుణ్యదంపతులకు సత్కారం

### రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు



పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు జనార్ధన్‌రెడ్డి ఇంట వైభవంగా గహప్రవేశం, సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గహప్రవేశానికి ముఖ్య అతిధులుగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, సుమతిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు మనసుతో దీవెనలు అందించారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు కరువు

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః పట్టణంలో అధ్వాన్నంగా తయారైన రోడ్లకు చిన్న చిన్న గుంతలపై మన్ను వేసే పరిస్థితి లేని చేతగాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. బాబుషూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీవీఎస్ షోరూం వీధిలో పాల్గొన్నారు. అడుగడుగునా గుంతలు చూస్తూ తమ ఇళ్లకు వెల్లేదారిలో ప్రజలకు కనీస సౌకర్యాలు కరువైయ్యాయని గుంతలు పూడ్చలేని దిక్కుమాలిన ప్రభుత్వం మూడు రాజధానుల నినాదంతో రాష్ట్రాన్ని రాజధానిలేని రాష్ట్రంగా తయారుచేశారని విమర్శించారు. నాలుగున్నరేళ్లలో నాలుగు ఇటుకలు పేర్చలేని దౌర్భాగ్యపు పరిపాలన మనరాష్ట్రంలో కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా - జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ తెదేపా బలోపేతానికి ప్రతి ఒక్కరు కషిచేయాలని కోరారు. ఫోటోరైటప్ః బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తదితరులు(5)

## ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



కడప వైద్యవిభాగం, నవంబరు 19, ప్రభాతవార్త: ఈనెల 26న బాపట్లలో జరిగే ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ ముస్లింలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆయన పర్యటించారు. ఎన్టీఆర్ జిల్లా ముస్లిం ఐక్యవేదిక నాయకులు ముస్లింలు పెద్దఎత్తున సలావుద్దీన్‌కు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా సంబంధించి విజయవాడలో ముస్లిం ఐక్యవేదిక కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం ఐక్యవేదిక స్థాపించడం జరిగిందని భారత రాజ్యాంగం కల్పించిన ముస్లింల హక్కుల పరిరక్షణ, హక్కుల సాధన కోసం ముస్లింలకు అవగాహన కల్పించి వారికి రావాల్సిన హక్కుల కోసం పని చేస్తున్నామని పేర్కొన్నారు. ముస్లింలను రాజకీయంగా ఓట్ల పరంగా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని మండిపడ్డారు. బాపట్లలో 26న జరిగే ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశంలో భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను చర్చించి ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ట్రెజరర్ సలావుద్దీన్, ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర నాయకులు నూర్‌ఖాన్, ముస్లిం ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఏపీలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయం



చిన్నమండెం, నవంబర్ 19(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదని చిన్నమండెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెల్లం నరసింహారెడ్డి, జనసేన పార్టీ కన్వీనర్ మహమ్మద్‌ఆలీలు పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రహదారులలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చేయాల్సి వస్తుందని ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలమైపోయాయని ఇదేనా అభివృద్ధి అంటే అని వైకాపాను ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి అభివృద్ధి అని చెప్పుకోవడమే జరుగుతుంది కానీ ఎక్కడ చూసినా అభివృద్ధి అనేది కనుచూపుమేర కనబడటం లేదని విమర్శించారు. మరి గ్రామాల్లోకి వెళ్లాలంటే పరిస్థితి దారునంగా ఉందన్నారు. ఈ నిరసన కార్యమ్రంతోనైనా ప్రభుత్వం దిగి రావాలని ప్రతి గ్రామానికి రోడ్లు వేయాలని సూచించారు. రాబోయే కాలంలో కచ్చితంగా తెలుగుదేశం జనసేన పార్టీ అధికారం చేపట్టడం కాయమని అన్నారు. గ్రామ స్థాయిలో వైసీపీ ప్రభుత్వంపైన ప్రజలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని ఎందుకంటే అభివృద్ధి అనేది ఇప్పటి వరకు అసలు కనపడటమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న రాముడు



చిన్నమండెం, నవంబర్ 19(ప్రభాతవార్త): మండల పరిధిలోని బోనమల గ్రామం హరిజనవాడలో గల వండాడి జగన్ కుమారుడి కేశఖండన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## 24వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రొద్దుటూరు నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 24వ వార్డులో 13 లక్షల 50 వేల అంచనా వ్యయంతో సిసి రోడ్డు కాలువల నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దీన్ లు ఆదివారం పూజ చేశారు. ఈ సందర్భంగా సిఎస్ ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలోని మున్సిపల్ పాలక మండలి సహకారంతో 24 వ వార్డు కౌన్సిలర్ షేక్ కమల్ భాష ఆధ్వర్యంలో ఇప్పటికే 43 లక్షల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ కమల్ భాష 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసీపీ నాయకులు ఎద్దల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి అరవింద్ ఐ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రసాద్ ఆసుపత్రి నందు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15మంది కి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వారిని పీలేరు లయన్స్‌క్లబ్ వారు అరవింద్ కంటి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు ఉచితంగా చేయించి ఉచిత ప్రయాణ ఖర్చులతవారి స్వస్థలంకు చేరుస్తామని లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ సురేంద్రనాదరెడ్డి, సెక్రటరీ సుబ్రమణ్యం, కోశాధికారి జయచంద్రనాయుడు, సభ్యులు డాక్టర్ ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, పీవి.రమణ, శశిధర్‌రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది(6)

## నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః రాష్ట్రంలో నాసిరకం మద్యంతో అమాయకులైన ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది జగన్ ప్రభుత్వం అని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుపతిరోడ్డు, నాగిరెడ్డికాలనీలో ఇంటింటికి వెళ్లి తెదేపా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మరో అవకాశం ఇవ్వండి చంద్రబాబుతోనే రాష్ట్రాభివద్ధి చెందుతుందన్నారు. బాబుషూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈకార్యక్రమంలోతెదేపా నాయకులు కోటపల్లె బాబురెడ్డి, రెడ్డిబాషా, రామమూర్తి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిశ చట్టంపై అవగాహన



పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం దివ చట్టం, మహిళా సాధికారత దినోత్సవం సందర్భంగా పీలేరు శాఖ గ్రంథాలయం నందు స్థానిక పోలీసు స్టేషన్ నుంచి ఏఎస్ఐ హేమసుందర్, కానిస్టేబుల్ ఈశ్వరనాయుడు, మహిళా కానిస్టేబుల్ శ్యామల పాల్గొనిదిశ చట్టంపై పిల్లలకు అవగాహన కల్పించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి చక్కగా వివరించారు. అనంతరం పిల్లలకు యధావిధిగా చదవడం మాకిష్టం అనే కార్యక్రమం యధావిధిగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాలలోని 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఎల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట, నవంబర్ 19 ప్రభాతవార్త;

హైదరాబాద్‌లో ఉన్న జనసేన పార్టీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ నివాసంలో, మాజీ డిఆర్‌డిఏ రాష్ట్ర అదికారి రాజంపేట జనసేన ప్రదాన నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందచేసి సాల్వాతో సన్మానించారు. అదే విదంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందచేసారు. రాజంపేట నియోజకవర్గంలో జన సేన పార్టీ బలోపేతానికి సహాయ సహకారాలను అందచేయాలన్నారు. అనంతరం నాదెడ్ల మనోహర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపుకు అకుంఠత దీక్షతో పని చేయాలని తెలిపారన్నారు. పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిగా పని చేసి, జనసేన పార్టీ సిద్దాంతాలకు కట్టు బడి పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెల్లడమే కాకుండా శక్తి వంచన లేకుండా పని చేస్తానని మనోహర్‌కు తెలిపామని శ్రీనివాసరాజు పేర్కొన్నారు. నా సేవలను ఛైర్మెన్ మనోహర్ గుర్తించడం నాఅదృష్టంగా బావించానని ఆనందోత్సాహాన్ని వ్యక్తం చేసరారు.

## చిరుదాన్యాల సాగు రైతులకు వరం

గోపవరం, నవంబర్ 19 ప్రభాతవార్త;

చిరుదాన్యాల సాగు రైతులకు వరం అని వ్యవసాయాదికారి అరవింద నయక్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తక్కువ పెట్టు బడితో ఎక్కువ ఆదాయాన్ని చిరుదాన్యాల సగుతో పోందవచ్చునన్నారు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే సాగు నీటిని పది ఎకరాల చిరుదాన్యాల సగుకు ఉపయోగించవచ్చునన్నారు. అంతే కాకుండా చిరుదాన్యాల దిగుబడి త్వరగా రైతులకు చేతికందుతుందన్నారు. మద్దతు ధర కూడా లబిస్తొందన్నారు. ఆరు తడుల ద్వారా మంచి దిగుబడులు చిరు దాన్యాల సాగుతో సాద్యం అవుతుందన్నారు. ప్రధానంగా వర్షాబావ పరిస్దితులల్లో రైతులు ఇటు వంటి అవకాశాలను సద్వినియోగ పరచుకోని ఆర్దికంగా అభివృద్ది చెందాలన్నారు. రైతుల అభివృద్ది కోసం ఎప్పటి కప్పుడు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూన్నామన్నారు. పైర్ల పై ఏర్పడే చీడ పీడల నివారణ కోసం రైతులు తమతో సంప్రదించాలని తెలిపారు.

## వైభవంగా బండెన్న స్వామి స్పటిక లింగ ప్రతిష్ట మహోత్సవం - భారీగా తరలివచ్చిన భక్తులు

బి.కొత్తకోట, నవంబరు 19, ప్రభాతవార్త: తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం బీరంగి గ్రామ సమీపంలోని గూగుట్టకోనలో వెలసిన బండెన్నస్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్రంలోని అతిపెద్ద స్పటిక లింగం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో స్పటిక లింగ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తంగా గోపూజ, గంగపూజ, గణపతి పూజ, పుణ్యావాచనం, కళశ స్థాపన నిర్వహించారు. తదుపరి కళశారాధన, నవగ్రహ పూజ, ఆదివాసములు 221 దేవుళ్ల విగ్రహాభిషేకాలు, దాన్యాధివాసాలు, శయ్యాదివాసం నిర్వహించి సనపటిక శివలింగ ప్రతిష్ట మంత్రోచ్చరణలతో అశేష జనవాహిని మధ్య జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాని అన్ని రకాలుగా సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అతిపెద్ద స్పటిక శివలింగం ప్రతిష్ట కార్యక్రమం కావడంతో తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి సైతం పెద్దఎత్తున తరలిరావడం విశేషం.

## పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలి - పీడీఎస్‌యూ నాయకులు అంకన్న డిమాండ్

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జిలు పెంచాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న డిమాండ్ చేశారు. అనంతరం శ్రీవెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు. గత 7 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్, మెస్ ఛార్జిలు విడుదల చేయాలని అలాగే గృహ అధికారులు మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలంటే తీనరవ ఇబ్బందులు పడుతున్నాయని ఇలా లక్కిరెడ్డిపల్లె సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహం విద్యార్థినిలపై పెచ్చులు ఊడి పడుతున్నాయని ఈ విషయం పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లాపీడీఎస్‌యూ నాయకులు స్వరూప్‌తేజ, లక్కిరెడ్డిపల్లె పీడీఎస్‌యూ మండల నాయకులు కార్తీక్ బాబు, వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మంది కోడిపందెం రాయుళ్లు అరెస్ట్ - ఇద్దరు పరారీ - రూ.7270 నగదు, ఒక కోడి స్వాధీనం

రామాపురం, నవంబరు 19, ప్రభాతవార్త: మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ కస్తూర్బా స్కూలు సమీపంలో ఆదివారం సాయంత్రం కోడిపందెం ఆడుతున్న పందెం రాయుళ్లపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొన్నామని మరో ఇద్దరు పరారీలో ఉన్నారని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7270 నగదు, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద, బడుగు, బలహీనవర్గాల భూములపై సకల హక్కులు కల్పించిన ప్రభుత్వం

**- చట్టాల పేరుతో లబ్ధిదారుల దగ్గర లంచాలు, మామూళ్లు వసూలు చేసే వారిపై చర్యలు - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి, నవంబరు 19, ప్రభాతవార్త: పేద, బడుగు, బలహీన వర్గాల వారు తమ భూముల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగకుండా ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి ఆ భూములపై సకలహక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పేదవారు తనకంటూ ఆస్తి ఉందని సమాజంలో ధైర్యంగా గుండెలపై చేయి వేసుకొని ఉండేలా సీఎం జగన్ చేశారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో అసైన్డ్ భూములు, రెగ్యులరైజ్ చట్టం ద్వారా దాదాపు 30వేల ఎకరాలు అయ్యాయన్నారు. మొదటి విడతలో అసైన్‌మెంట్ ద్వారా 1300 ఎకరాలు, 2వ విడతలో వెయ్యి ఎకరాలను డిసెంబరు 10న అసైన్‌మెంట్‌లో పెడతారన్నారు. సర్వీస్ ల్యాండ్ (మంగళి, కుమ్మరి, మాదిగ, ఇమాం) భూములకు సర్వహక్కులు కల్పించి ఇకపై నాదే ఈ భూమి అనే నమ్మకాన్ని కలిగించారన్నారు. లబ్ధిదారులకు అసైన్‌మెంట్ పట్టాతో పాటు ఫీల్డ్ మ్యాప్ స్కెచ్ 1బి ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న వారికి ప్రభుత్వం పట్టాలు అందిస్తోందని లబ్ధిదారులు ఇది గ్రహించి ఏ ఒక్కరికి లంచాలు ఇవ్వనవసరం లేదన్నారు. పట్టాల పేరుతో లబ్ధిదారుల దగ్గర లంచాలు మామూళ్లు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే కొత్త చట్టాలను తీసుకొచ్చి చుక్కల భూములకు విముక్తి కల్పించిన ఘనత కూడా సీఎంకే దక్కుతుందన్నారు. ఒక రాయచోటి నియోజకవర్గంలోనే డికేటీ రెగ్యులరైజ్ ద్వారా 30 వేల ఎకరాల చుక్కల భూముల ద్వారా 6వేల నుంచి 7వేల ఎకరాలు అసైన్‌మెంట్ ద్వారా 2వేల ఎకరాల భూములకు పట్టాలు అందుతుండడం రాయచోటి నియోజకవర్గ చరిత్రలో ఒక రికార్డుగా నిలుస్తుందన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా భూములను పేదలకు హక్కుగా కల్పించినందుకు గర్వపడుతున్నామన్నారు. దీనిపై గతంలో పలుమార్లు చుక్కల భూములు అసైన్డ్ భూములు, డికేటి భూములపై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. అవన్నీ చట్టాల రూపంలో రావడం ఫలితాలు అందడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ భూములు మీ పిల్లలకు, మీ జీవనానికి ఉపయోగపడతాయన్నారు. హక్కులు కల్పించడానికి కారణం భూములను బ్యాంకులలో తనఖా పెట్టుకొని రునాలు పొందవచ్చు. లేదా మీకు రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటివి ప్రభుత్వం ద్వారా అందుతాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

## నారాయణపల్లెలో భవిష్యత్తుకు గ్యారెంటీ

దువ్వూరు, నవంబరు 19, ప్రభాతవార్త: మండలంలోని నారాయణపల్లె గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తే వచ్చే ప్రయోజనాలు వివరించారు. రూ.500 చొప్పున గ్యాస్ సిలిండర్, పిల్లల విద్య కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ప్రస్తుత వైకాపా పాలన అన్ని రంగాల్లో విఫలవమైందని వైకాపా నాయకులు దోపిడీకి దిగారని అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయని విమర్శించారు. తెదేపా అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయాయనని ఇప్పటికైనా తనను గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. కుందూ, రాజోలి రిజర్వాయర్లు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, రైతు సంఘం కన్వీనర్ సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కనుమ పోలేరమ్మ విగ్రహ పునః ప్రతిష్ట

బ్రహ్మంగారిమఠం, నవంబర్19, ప్రభాతవార్త :



కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవతగా పిలవబడే శ్రీ కనుమ పోలేరమ్మ విగ్రహాన్ని ఆదివారం పునః ప్రతిష్టించామని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. సోమిరెడ్డిపల్లె గ్రామానికి ఆడబిడ్డ అని ఆ గ్రామస్థులు పోలేరమ్మ అమ్మవారికి పసుపుకుంకుమతో అమ్మవారికి తీసుకువచ్చిన అనంతరం ప్రతిష్టించామని ఆయన తెలిపారు. ఈ విగ్రహప్రతిష్టకు టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డిలు హాజరై అమ్మవారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. ఉదయం నుంచే పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి హోమాలలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠా కార్యక్రమానికి పెద్ద వచ్చిన భక్తులు తరలివచ్చి భక్తిని చాటుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి పోటెత్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ విద్యాసగర్ ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి వాహనాలను నిలిపేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి



పోరుమామిళ్ల, నవంబర్19, ప్రభాతవార్త :పోరుమామిళ్ల మండలం కాల్వకట్ల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మతి చెందాడు. వివరాలలోకెళితే నాగదాసరి రాజు (30) అనే వ్యక్తి తన స్వ గ్రామమైన కాల్వ కట్టకు దాసరిపల్లె నుంచి బైక్‌పై వస్తుండగా వెనుకవైపు నుంచి వచ్చిన లారీ బైక్‌ను ఢీ కొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు.

## వైభవంగా నల్లగంగమ్మ విగ్రహ ప్రతిష్ట

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ మద్దిరాళ్లపల్లె సమీపంలోని శ్రీనలవీర గంగాభవానీ ఆలయంలో ఆదివారం నల్ల గంగమ్మ దేవతా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఉదయం వేద పండితులు గంగపూజ, గోపూజ, గణపతి పూజ, కళశ స్థాపన, పుణ్యావాచనం, పంచకన్య ప్రాసన, మృతిక పూజ, కంకణ ధారణ, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం నల్లగంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా జరిగింది. ఈబృహత్ కార్యక్రమానికి కోటకొండ పంచాయతీలోని గ్రామాలతో పాటు తంబళ్లపల్లె మండలంలోని పలు గ్రామాలతో పాటు తంబళ్లపల్లె మండలంలోని పలు గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు హాజరై అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పొందారు.

## జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కడప వైద్యవిభాగం, నవంబరు 19, ప్రభాతవార్త: ఉమ్మడి కడప జిల్లా కోసం సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు మహ్మద్ ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని కడప నగరం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి జిల్లా అధ్యక్షులుగా ఎస్. మహమ్మద్ ఇబ్రహీంను నియమించడం జరిగింది. అలాగే కార్యదర్శిగా షేక్ ఇంతియాజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శిగా రమేష్,



కశాధికారిగా కపిల్ వర్మను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మానవ హక్కుల సమితి ముందుగా మన జిల్లాలో మహిళల కోసం మహిళా హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించడం జరిగింది. అలాగే డి అడిక్షన్ సెంటర్ మొత్తం నివారణ కేంద్రం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సమాజంలో జరుగుతున్న మానవ హక్కుల అనణాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో సమితి పని చేస్తుంది. అలాగే ఆర్టీఐ యాక్ట్ 2009 ప్రకారం ప్రతి కార్పొరేట్ స్కూల్లో పేద పిల్లలకు కూడా అవకాశం ఇచ్చే విధంగా ఈ యొక్క సమితి చేస్తుందన్నారు. ప్రైవేటు కంపెనీలలో ఫ్యాక్టరీలలో శ్రమదోపిడీ నివారించడానికి అలాగే పనికి తగ్గ వేతనాన్ని అందించడానికి శ్రామికులకు సామాజిక న్యాయం కల్పించడానికి మా సమితి పని చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొట్టమొదటిగా మా సమితి ద్వారా ఫ్యామిలీ కౌన్సిలింగ్ కపుల్ కౌన్సిలింగ్ లాంటి సేవలు నిష్ణాతులైన మానసిక నిపుణుల చేత నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులుగా నరసింహా, సభ్యులు అనిల్‌కుమార్ నియమించడం జరిగిందన్నారు.

## కువైట్‌లో ఘనంగా ముమ్మడి బాలిరెడ్డి జన్మదిన వేడుకలు



కడప కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సీపీ కువైట్ కమిటీ కోకన్వీనర్ మరియు ఆర్ఆర్ స్పైసీ రెస్టారెంట్ అధినేత ఎంపీ నరసారెడ్డి ఆధ్వర్యంలో కువైట్‌లోని హవల్లీ ప్రాంతంలో గల ఆర్ఆర్ రెస్టారెంట్ నందు వైఎస్ఆర్‌సీపీ కువైట్ కమిటీ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి వైఎస్ఆర్‌సీపీ కువైట్ కమిటీ సభ్యులు వివిధ సంగాల నాయకులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యా ఐశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరారు.

## శిల్పారామంలో ఆటపాటల అదుర్స్



కడప కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు తమ డాన్స్ ప్రతిభతో సందర్శకుల వీక్షకులను అలరించాయి. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై కడపకు చెందిన ఇండస్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన విద్యార్థులు సినీ, భక్తి, పల్లె, జానపద నృ్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి, ఇండస్ స్కూలు కరస్పాండెంట్ అనుపమ పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బద్వేలు, నవంబర్19, ప్రభాతవార్త : పట్టణంలోని బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలిజసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, సెక్రటరీ సురేంద్రలు మాట్లాడుతూ ఇప్పటికే బలిజసేవాసంఘం పట పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, రాబోయే రోజులలోను ఈ సేవా కార్యక్రమాలను ఇలాగే సాగిస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ సంఘం మరింత బలపడుతోంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన అలాగే ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ఈ నెల 26వ తేదిన జరిగే కార్తీక మహోత్సవ వన భోజన కార్యక్రమంలో విజేతలను ప్రకటించి వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బలిజసేవా సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## సచివాలయ ఏఎన్ఎమ్స్ రాష్ట్రసదస్సును విజయవంతం చేయండి

### సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోషియేషన్ పిలుపు

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :



గ్రామవార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న విజయవాడలో జరిగే ఏఎన్ఎమ్స్ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి లీలావతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్టీయూ కార్యాలయంలో గ్రామవార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ యాప్స్ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఏఎన్ఎమ్స్ చాల ఇబ్బందులకు గురికావటం జరుగుతోందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యతో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయటానికి ఇబ్బంది పడుతుండగా, మరోవైపు అధికారుల ఒత్తిళ్లు అధికంగా వున్నాయన్నారు. అలాగే సెలవు దినాల్లో కూడా ఏఎన్ఎమ్స్‌తో వర్క్ చేయించుకోవటం, రకరకాల సర్వేలు చేయమని ఒత్తిడి చేయటం, అలవెన్సులు ఇవ్వకపోవటం వంటి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందన్నారు. వీటి పరిష్కారం కోసం నిర్వహించే సదస్సుకు పెద్దఎత్తున హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్స్ శంకరమ్మ, భాను, సరిత, ప్రియ, సుగుణమ్మ, దీపా, సునీత, రామలక్ష్మమ్మ, శోభ, పర్వీన్‌తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మదనపల్లె కాంగ్రెస్‌పార్టీనాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్. రెడ్డీసాహెబ్ ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డీసాహెబ్ మాట్లాడుతూ మొట్టమెదటి మహిళ ప్రధానమంత్రిగా పనిచేసే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఇందిరాగాంధీ పేదప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకోవటం జరిగిందన్నారు. ప్రతి భారతీయుడు ఇందిరాగాంధీని సర్మించుకోవాల్సిన బాధ్యత వుందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలను తిరిగి నిలబెట్టడానికి రాబోవు ఎన్నికల్లో రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేసుకునేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్రరెడ్డి, మీనాకుమారి, ఎస్‌కే.బాషా, ముబారక్‌ఖాన్, చలపతి, మహబూబ్‌పీర్, మహమ్మద్‌అలీ, ఖాసీం, వెంకటరమణ, పాలేటి, గుల్షన్ పవన్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## బిసి కులజనగణన పారదర్శకంగా చేపట్టాలి

### 26న రౌండ్‌టేబుల్ సమావేశంవాల్మీకి సంఘం పులి శ్రీనివాసులు

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే బిసి కులజనగణనను పారదర్శకంగా చేపట్టాలని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ప్రెస్‌క్లబ్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ



సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ బిసి కుల జనగణన చేపట్టడానికి స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఈ గణన పారదర్శకంగా జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించి ఈనెల 26న బిసి కుల సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె పట్టణ శివారులోని నక్కలదిన్నె షటిల్‌కోర్టులో నిర్వహించే ఈ సమావేశంకు బిసి నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రౌండ్‌టేబుల్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో మేదరసంఘం అధ్యక్షులు తాలే సుబ్రమణ్యం, ఎస్టీ ఎంప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షులు చిట్టిబాబు, వాల్మీకిసంఘం జయసింహ, మంజునాథ్, బొంత సోమశేఖర్, నిర్మలమ్మ, నరసింహులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పాలనలో అధ్వానంగా రోడ్లు టిడిపి,జనసేన విమర్శ



మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త : జగన్‌పాలనలో రాష్ట్రంలోని రోడ్లు అధ్వానంగా తయారైయ్యాయని టిడిపి, జనసేన నాయకులు విమర్శించారు. ఆదివారం టిడిపి, జనసేన ఉమ్మడి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రోడ్ల దుస్థితి కార్యక్రమంను కోళ్లబైలు పంచాయితీలో నిర్వహించారు. ఈ సందర్బంగా టిడిపి మదనపల్లె ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్, ఆర్జే వెంకటేష్, జనసేన నాయకురాలు దారం అనితలు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చి సంక్షేమ పథకాల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు లేక పేద ప్రజల ఆపరేషన్లు నిలిపివేశారన్నారు. అలాగే పోలవలం పూర్తిచేయకలేకపోవటంరైతులకు9గంటలకరెంట్ఇవ్వటం వంటి వాటిల్లో పూర్తిగా విఫలమైయ్యాడన్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్తిని గెలిపంచాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు యశ్వశిరాజ్, బాబ్జాన్ శివకృష్ణ, సోమశేఖర్, దాదుఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ రోడ్లు గుంతలమయం టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి నిరసన

ప్రొద్దుటూరు నవంబర్ 19 ప్రభాతవార్త టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో లితెలుగుదేశం మరియు జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనిక రెడ్డి ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంఛార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి హరిత, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, ముక్తియార్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాలెం రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఘన నివాళి



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 19 తర్వాత వార్త :స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవాకేంద్రంలో ఆదివారం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి,జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తర్వాత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీబాయి చాలా తెలివైనది మరియు ధైర్య సాహసాలు కలది. 1857 సిపాయిల తిరుగుబాటులో ప్రముఖ స్థానం వహించింది. తన బిడ్డను భుజానకట్టుకొని ఆంగ్లేయులతో పోరాడిన వీరవనిత అని కొనియాడారు. జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటపటిమ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ అధ్యక్షులు అంకాల కొండయ్య, ఉపాధ్యక్షులు సాయికుమార్, వారాది మధు,ఏపిసీపీయస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీయపురెడ్డి జనార్దన్ రెడ్డి, విజయరాజు, ప్రముఖ భాగవతార్ ఎదవల్లి రమణయ్య,హరి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త: ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు.ఆదివారం నాడు 32వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 42 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 24 మందికి ఉచితంగా ఇసిజి మరియు 9మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హరిత 29 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## ఎమ్మెల్యే కు మక్కా ప్రసాదం అందించిన పాలగిరి ఖాజా



ప్రొద్దుటూరు నవంబర్ 19 ప్రభాతవార్త ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డు వైసిపి ఇన్చార్జ్ పాలగిరి ఖాజా ఇటీవల పవిత్రమైన మక్కాను సందర్శించి అక్కడినుండి తెచ్చిన ప్రసాదాన్ని ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లుతో కలిసి ఆయన ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించాలని అల్లాకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మినిప్రైవేటు బస్సు, ఆటో ఢీ

ఒకరు దుర్మరణం, ఆరుమందికి గాయాలు

మదనపల్లెక్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త : మిని ప్రైవేటు బస్సు, ఆటో ఢీకొని ఒక మహిళ దుర్మరణం చెందగా, ఆరుమంది గాయపడిన సంఘటన ఆదివారం నిమ్మనపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. నిమ్మనపల్లి మండలం తవళం పంచాయితీ ఎగువపల్లికి చెందిన రాజేంద్ర భార్య శ్యామల (30), దేవళంకురప్పలికి చెందిన నరసమ్మ (40), ముష్టూరుకు చెందిన శివయ్య (45), మదనపల్లె మండలం చీకలబైలు పంచాయితీ రాగిమాకులపల్లికి చెందిన చిన్నపాప (65), పెంచపాడు కట్టుబావికి చెందిన పుష్పలత (25)లు తవళంకు చెందిన హేమంత్‌కుమార్ ఆటోలో మదనపల్లెకు బయలుదేరారు. నిమ్మనపల్లి మండలం దిగువ మాచిరెడ్డిగారిపల్లి చెరువుకట్ట మలుపువద్ద ఎదురుగా వేగంగా వచ్చిన మిని బస్సు ఢీకొంది. శ్యామల మృతదేహంను శవపరీక్షల నిమిత్తం మార్చురీకి తరలించారు. శ్యామలకు ఇద్దరు కుమార్తెలు వున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిమ్మనపల్లి పోలీసులు తెలిపారు.

